## మినీకథ

# చెప్పుదెబ్బ

"మోహన్‌రావు భార్య సుందరి చాలా అందంగా వుంటుంది!" అదోలా చూస్తూ అన్నాడు నారాయణరావు.

"బావుంటుంది" ఏదోలా చూస్తూ అంది శకుంతల.

"కళ్ళు అల్చిప్పల్లా వుంటాయి."

"అవును."

"ఒళ్ళు అజంతాశిల్పంలా వుంటుంది."

"మరే"

"నాసిక సంపెంగె."

"ఆహా!"

"ఆమె నవ్వితే ముత్యాలు రాలతాయా అనిపిస్తోంది."

"నిజం."

"అంత అందమైన భార్యను పొందిన అతడెంత అదృష్టవంతుడో!"

ఫక్కుమంది శకుంతల. ఉక్కుమండింది నారాయణరావుకు. "ఏం?"

"అది మట్టుకు కరెక్టు కాదు. మోహన్రావు వాళ్ళావిడతో నిన్న ఇలాగే— "నారాయణరావు భార్య బాగా చదువుకుంది."

"చదివింది."

"చక్కగా మాట్లాడుతుంది."

"అవును."

"మనిషి సింపుల్‌గా వుంటుంది."

"మరే!"

"కథలు గట్రా కూడా రాస్తుంది."

"ఆహా!"

"చాలా తెలివికలది."

"నిజం."

"అటువంటి భార్యను పొందిన అతడు చాలా అదృష్టవంతుడు." అన్నాడట చివరికి గొప్ప విచారంతో. నిన్న చెప్పింది సుందరి."

"ఇడియట్!" పెంకులెగిరిపడేలా అరిచేడు నారాయణరావు.

"కుక్కకాటుకి చెప్పుదెబ్బ!" అనుకొంది గర్వంగా శకుంతల.

—'సుమ'

త్వరలో
గీతగోవిందం
స్థానే
క్షేత్రయ్య



మువ్వగోపాల
పదాలు
చిత్రీకరణ
శ్రీసాయికృష్ణ